వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 12 ఆగస్టు 2022

ఆసుపత్రి అభివృద్ధే తమ ధ్యేయం

రాయచోటి, ఆగస్టు 11, ప్రభాతవార్త :

రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధే తమ ధ్యేయమని ఆసుపత్రి అభివృద్ధి కమిటి వైసిపి మైనార్టీ నేత బేపారి మహ్మద్‌ఖాన్ అన్నారు. గురువారం ఆసుపత్రి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల వైద్యం అందించడానికి తాము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. గడికోట మల్లిఖార్జున సహకారంలో వైద్యం కోసం వచ్చే రోగులకు డార్‌మెటరీ (రెస్ట్‌రూమ్) నిర్మించేందుకు అనుమతితో పాటు డయాలసిస్‌కు వచ్చే రోగులకు సరిపడ పడకలు పెంచడం, అనస్తిసియా వైద్యులు డిప్టేషన్‌పై పులివెందులకు వెళ్లడంతో ఇక్కడికి వచ్చే వారికి ఇబ్బందులు ఉండడంతో వెంటనే వారి డిప్టేటేషన్ రద్దు చేసి ఇక్కడికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌ను కోరారు. రోగులకు అవసరయ్యే ల్యాబ్, వస్తు సామాగ్రి, మందులను కొనుగోలు చేయడానికి, ఆసుపత్రిలో తాగునీటి శుద్ధిప్లాంట్ మరమమ్మతులు చేయడానికి,ఫ్యాన్‌లు, లైట్లు మరమ్మతులు చేయడానికి అనుమతులు ఇవ్వాలని కమిటి సభ్యులు తీర్మాణించారు. కార్యక్రమంలో డాక్టర్ మహేశ్వరరాజు, లక్ష్మిప్రసాద్, భాస్కర్‌రెడ్డి, కమిటిసభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మదనపల్లె మున్సిపాలిటిపై ఏసిబి నిఘా : అప్రమత్తమైన మున్సిపల్ అధికారులు

మదనపల్లె, ఆగస్టు 11 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లాలోనే సెలక్షన్‌గ్రేడ్ మున్సిపాలిటిగా ఉన్న మదనపల్లె మున్సిపాలిటిపై ఏసిబి అధికారులు నిఘా ఉంచినట్లు తెలిసింది. దీంతో మున్సిపాలిటిలోని ఆయా శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటున్నారు. ఇటీవల అన్నమయ్య జిల్లాతో పాటు చిత్తూరు, తిరుపతిజిల్లాలోని కార్పోరేషన్‌లు, మున్సిపాలిటిల్లో ఏసిబి అధికారులు దాడులు నిర్వహించి వివిధశాఖలకు సంబంధించి రికార్డులను పరిశీలించి స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇందులో భాగంగానే మదనపల్లె మున్సిపాలిటిలో కూడా ఏ క్షణంలోనైనా ఏసిబి అధికారులు దాడులు నిర్వహించవచ్చునన్న వార్త వినపడుతోంది. ముఖ్యంగా టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్ సెక్షన్, రెవెన్యూశాఖలకు సంబందించి ఏసిబి దాడులు చేయనున్నట్లు తెలిసింది. పట్టణంలో అక్రమ భవన నిర్మాణాలు కోకోల్లుగా జరుగుతున్న విషయంపై కూడా ఏసిబి అదికారులకు సమాచారం పోయినట్లు తెలిసింది. అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, రాజంపేట, బి.కొత్తకోట మున్సిపాలిటిల కాన్న మదనపల్లె మున్సిపాలిటి సెలక్షన్‌గ్రేడ్‌గా ఉంటోంది. ఏసిబి అధికారులు వస్తారన్న విషయం అధికారులకు తెలియడంతో ఆయాశాఖ అధికారులు ఫైల్స్‌ను భద్రపరుచుకోవడం జరిగింది. అనవసరమైన ఫైల్స్, ధరఖాస్తు దారుల ఫైల్స్ టేబుల్‌పై ఉంచకుండా గోప్యంగా పెట్టుకొన్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఏసిబి అధికారుల దాడుల విషయం అధికారుల్లో అలజడి రేపింది.

పిల్లల చదువులు తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదు

జేసీ సాయికాంత్ వర్మ, మేయర్ సురేష్ బాబు

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:

2022-ఏప్రిల్, జూన్ త్రైమాసికానికి సంబంధించి జగనన్న విద్యా దీవెన లబ్ధి మొత్తాన్ని విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసిన సీఎం జిల్లా వ్యాప్తంగా అర్హులైన 52,491 మంది విద్యార్థులకు చెందిన తల్లుల ఖాతాల్లో రూ.34.08 కోట్లు జమ పిల్లల చదువులు తల్లిదండ్రులకు ఏమాత్రం ఆర్థిక భారం కాకూడదు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు పిల్లల చదువులు అడ్డు కాకూడదన్నదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, నగర మేయర్ సురేష్ బాబు సంయుక్తంగా పేర్కొన్నారు. గురువారం బాపట్లలో బహిరంగ సభ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్సు ద్వారా 2022 ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి సంబంధించి జగనన్న విద్యా దీవెన లబ్ధి మొత్తాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా జేసీ సాయికాంత్ వర్మతో పాటు కడప నగర మేయర్ సురేష్‌బాబు, అడా ఛైర్మన్ గురుమోహన్, హజ్ కమిటీ ఛైర్మన్ గౌస్ ఉల్ ఆజం హాజరయ్యారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారితో జిల్లా జేసీ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు సైతం ఉన్నత స్థాయి చదువులను చదివే అవకాశం ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. లబ్దిపొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి స్థాయిలో ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని రాష్ట్ర సీఎం జగన్

అమలు చేయడం రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సాకారాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ ప్రధాన భూమిక పోషించాలని ఆయన కోరారు. కడప నగర మేయర్ కె.సురేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద విద్యార్థుల పాలిట మేన మామగా నిలిచిన సీఎం జగన్ అడగకుండానే విద్యార్థులకు అన్ని వసతులు సమకూర్చుతున్నారన్నారు. అనంతరం సాంఘిక సంక్షేమశాఖ జేడీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ఈడీ డా.హెచ్.వెంకట సుబ్బయ్య ఈ విడతలో జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా జిల్లాకు మంజూరైన లబ్ధి మొత్తం వివరాలను తెలియజేశారు. జిల్లాలో మొత్తం 52,491 మంది విద్యార్థులు అర్హత సాధించగా వారి తల్లుల ఖాతాల్లో రూ.30,08,94,114లు జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీస్, బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి బ్రహ్మం, బీసీ కార్పొరేషన్ ఈడీ ఫరీద్ సాహెబ్, మైనార్టీ సంక్షేమ శాఖాధికారి మస్తాన్ వలీ, సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని పలు డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్, నర్సింగ్, ఇతర ప్రొఫెసనల్ కోర్సుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రెండో విడత మన బడి నాడు-నేడు పనులను పూర్తి చేయాలి

2వ దశ పనుల ద్వారా గణనీయంగా మార్పులు కనిపించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్

రాయచోటి, ఆగస్టు 11 ప్రభాతవార్త :

జిల్లాలో రెండో విడత మన బడి నాడు- నేడు పనులు శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను విద్యా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి మనబడి నాడు - నేడు రెండవ దశ పనుల పురోగతి పై అన్ని జిల్లాల కలెక్టర్‌లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష అధికారులు తదితరులతో విద్యా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి, ఐసిడిఎస్ పిడి, సమగ్ర శిక్ష ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ....రెండో విడత నాడు- నేడు పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రెండో దశ నాడు-నేడు పనుల ద్వారా ఈ ఏడాది స్కూళ్లలో గణనీయంగా మార్పులు కనిపించాలని స్పష్టం చేశారు. నాడు-నేడు ద్వారా చరిత్రలో భాగస్వాములైన అధికారుల పేర్లు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. మంజూరైన పాఠశాలకు సంబంధించి అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్, ఎక్స్టెండిచర్ జనరేట్, రివాలింగ్ ఫండ్ జెనరేటెడ్, పెండింగ్ సిఎఫ్ఎంఎస్, రివాలింగ్ ఫండ్, ఎఫ్ టిఓ జనరేషన్ పెండింగ్, బిల్స్ అప్లోడ్, ఎక్స్టెండిచర్ రైజెడ్, సెంట్రల్ ప్రోక్యూరమెంట్ ఫర్నిచర్, గ్రీన్ చాక్ బోర్డ్స్, ఫ్యాన్స్, పెయింటింగ్, ఇంగ్లీష్ ల్యాబ్, రూఫ్ రిపేర్స్, డ్రింకింగ్ వాటర్ తదితర పనుల కోసం ఇండెంట్ రైజ్ చేయాలన్నారు. పనులన్నీ కూడా వెంటనే మొదలు పెట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. మనబడి నాడు నేడు పనులు వంద శాతం గ్రౌండింగ్ జరగాలన్నారు. మన బడి నాడు- నేడు పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడ్డాడ్డని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ గిరీషా పిఎస్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో మన బడి నాడు -నేడు రెండవ దశలో 1007 స్కూలుకు సంబంధించి 959 ఎస్టిమేషన్స్ జనరేట్ అయ్యాయని, 48 స్కూలుకు సంబంధించి ఎస్టిమేషన్ జనరేట్ కాలేదన్నారు. అడ్మిన్ శాంక్షన్ 929, నాట్ అడ్మిన్ శాంక్షన్ 30, టెక్నికల్ శాంక్షన్ 909, నాట్ టెక్నికల్ శాంక్షన్ 20, ఎంఓయు సైన్ 882, నాట్ ఎంఓయు సైన్ 27, ఎస్టిమేషన్స్, అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్, టెక్నికల్ శాంక్షన్లు, ఎంఓయు సైన్ అప్రూవల్ ఆ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే గ్రౌండింగ్ మీద ప్రత్యేక దృష్టి పెట్టలన్నారు.

పాతరాయచోటిలో పర్యటించిన రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి, ఆగస్టు 11, ప్రభాతవార్త :

రాయచోటి పట్టణం పాతరాయచోటిలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడ పలువురిని అప్యాయంగా పలకరించి ప్రస్తుత పరిస్థితులు, వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పూలికుంట రమణ, శివప్రసాద్, కుమార్, భాస్కర్, నిఖేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆజాదికా అమ్రిత్ మహోత్సవ వేడుకలు

రాయచోటి, ఆగస్టు 11, ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం మాధవరం గ్రామంలోని అమ్రిత్ సరోవర్ పథకంలో భాగంగా చేసిన జమ్మికుంట అభివృద్ధి పనుల వద్ద తిరంగా మార్చ్ కార్యక్రమంలో సర్పంచ్ ఫాహిదాతో కలసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్‌రెడ్డి ఈ వేడుకలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హర్‌ఘర్ తిరంగాలో భాగంగా తిరంగా మార్చ్ కార్యక్రమం మాధవరం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పిల్లలతో పాటు ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ఎంపిపిడివో మల్‌రెడ్డి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

పాముకాటుకు రైతు మృతి

పెద్దతిప్పసముద్రం, ఆగస్టు 11 ప్రభాతవార్త :

మృతి చెందిన రెడ్డప్ప

పెద్దతిప్పసముద్రం మండలం రంగసముద్రం పంచాయితీ బొంతలవారిపల్లెలో ఓ రైతు వ్యవసాయ పనులె చేసుకొంటూ పాముకాటుకు గురై మృతి చెందిన సంఘటన చోటు చేసుకొంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. రంగసముద్రం పంచాయితీ బొంతలవారిపల్లెకు చెందిన రైతు ఆకుల నడిపిరెడ్డప్ప(61) తన పొలంలో తమలపాకుల సాగుతో జీవనం పొందేవాడు. ఈ నేపథ్యంలో గురువారం తన పొలంలో తమలపాకులు కోస్తుండగా అక్కడున్న పాము కాలును కాటేసింది. దీంతో పాము కాటువేసినట్లు గమనించిన రెడ్డెప్ప అరిచాడు. పక్కనే ఉన్న కుటుంసభ్యులు గమనించి 108లో బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు కలరు. దీంతో కుటుంబ యజమాని మృతి చెందడంతో కుటుంబకు పెద్దదిక్కు కోల్పోయామంటూ బోరున విలపించారు. ఈయన మృతితో బొంతలవారిపల్లెలో విషాధచాయలు అలుముకొన్నాయి.

మున్సిపాలిటీ ప్రజలకు ఇచ్చిన మాట ఏమైంది

నాగుల చెరువు సుందరీకరణకు కృషి చేస్తామన్నారు! మాట ఇచ్చి 20 సంవత్సరాలు దాటింది... ఐదుగురు ఎమ్మెల్యేలు మారినా కంప చెట్లతోనే నాగులచెరువు 20 ఏళ్లుగా గోవిందరెడ్డి ఆధ్వర్యంలో పరిపాలన

బద్వేలు, ఆగష్టు 11 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ ప్రజలకు ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పట్టణ నడిబొడ్డున ఉన్న నాగులచెరువును సుందరీకరణగా చేస్తామని మాట ఇచ్చి ఇప్పటికి ముగ్గురు ఎమ్మెల్యేలు పరిపాలన పూర్తయి ఐదవ ఎమ్మెల్యేగా డా॥ సుధ పరిపాలన సాగిస్తున్నారు. కానీ ఇంత వరకూ నాగులచెరువును పట్టించుకున్న పాపాన పోలేదు. పట్టణ నడిబొడ్డున ఉన్న నాగుల చెరువును సుందరీకరణగా చేస్తే పట్టణానికి ఎంతో సుందరీకరణగా ఉండడమే గాక, చెరువును అభివృద్ధి చేసి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తే ఏపీ టూరిజం ద్వారా ఆదాయం కూడా పెరిగే అవకాశం లేకపోలేదు. నిరంతరాయంగా నాగుల చెరువులో నీళ్లు ఉన్నప్పటికీ వాటిని ఉపయోగించుకోవడంలో పాలకులు, అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. సుమారు 3 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న నాగుల చెరువుకు మహర్దశ వస్తుందని ప్రజలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. ఎమ్మెల్యేగా ఉన్న గోవిందరెడ్డి పట్టణ ప్రజలకు మాట ఇవ్వడమేగాక సుందరీకరణగా మార్చి బోటింగ్ కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. గోవిందరెడ్డి తరువాత కమలమ్మ ఎమ్మెల్యేగా ఉన్న తదనంతరం జయరాములు ఎమ్మెల్యేగా పరిపాలన అందించారు. ఆ తదనంతరం డా॥ వెంకటసుబ్బయ్య మరణించాక ఆయన భార్య డా॥ సుధ బద్వేలు ఎమ్మెల్యేగా పరిపాలన అందిస్తున్నారు. అతి తక్కువ ఖర్చుతో నాగుల చెరువు సుందరీకరణగా మారడమే గాక వాటి వల్ల మున్సిపాలిటీకి కూడా ఎంతో ఆదాయం వచ్చే అవకాశం లేకపోలేదు. కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. దీనికి తోడు నాగుల చెరువు పూర్తిగా కబ్జాకు గురవుతుందని, హద్దులు ఏర్పాటు చేసి నాగుల చెరువు కబ్జాకు గురికాకుండా చూడాలని గతంలో ఎన్నో మార్లు నీటి సంఘం అధ్యక్షులుగా ఉన్న సింగసాని శివయ్య ఉన్నత స్థాయి అధికారుల నుండి కింది స్థాయి అధికారుల వరకు విన్నవిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ వాటిపైన శ్రద్ధ పెట్టడం లేదు. ప్రజా ప్రతినిధులే పట్టించుకోకపోతే అధికారులు ఎందుకు పట్టించుకుంటారని ప్రజలలో చర్చనీయాంశంగా మారింది. మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో నాగుల చెరువు ఎదురుగా దేవస్థానాలు ఉన్నా వీటి వల్ల ప్రజల తాకిడితో పాటు పర్యాటక తాకిడి కూడా ఎక్కువయ్యే అవకాశం లేకపోలేదు. హైదరాబాదులో ట్యాంక్ బండ్ నిర్మించిన విధంగా బద్వేలులో కూడా నాగుల చెరువు చుట్టూ హద్దులు ఏర్పాటు చేస్తే సుందరీకరణగా మారే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే నాగుల చెరువును కంపు చెరువుగా మారుస్తున్నారు. పట్టణంలో ఉండే వ్యర్థ పదార్థాలన్నీ చెరువులో(మిగతా IIవ పేజీలో)

వ్యర్థ పదార్థాలతో నిండిన నాగుల చెరువు.

రాజోలి వద్ద కేసీ కాలువకు నీరు విడుదల

- ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం : ఎమ్మెల్యే

దువ్వూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త:

కడప జిల్లాలోని 90వేల ఎకరాలకు కేసీ కాలువ ఆయకట్టు కింద నీరు అందించేందుకు గాను గురువారం స్థానిక ఎమ్మెల్యే రఘురామిరెడ్డి రాజోలి వద్ద కేసీ కాలువకు 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సక్రమంగా నీరు అందించేందుకు కేసీ కాలువ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని, మంచి దిగుబడి, గిట్టుబాటు ధర వచ్చే విధంగా రైతులకు మేలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. చరిత్రలో గతంలో ఎప్పుడూ ఏప్రిల్ వరకు నీటిని ఇచ్చిన చరిత్ర లేదని, గత సంవత్సరం ఏప్రిల్ వరకు నీరు ఇచ్చినట్లు తెలిపారు. 140 సంవత్సరాల చరిత్ర గల కాలువను గత పాలకులు పట్టించుకోలేదని, 2008 దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి రాజోలి జలాశయ నిర్మాణానికి శంకు స్థాపన చేశారని అనంతరం వచ్చిన సీఎంలు దానిని పట్టించుకోలేదని ప్రస్తుత సీఎం జగన్ అధికారంలోకి వస్తానే భూమి పూజ చేశారన్నారు. అయితే కోరోనాతో టెండర్లు పిలవలేదన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు రూ.200 కోట్లు విడుదల చేస్తున్నారన్నారు. 2024 నాటికి రాజోలి జలాశయం నిర్మాణం పూర్తవుతుందన్నారు. అలాగే కుందూ విస్తరణ పనులు కూడా జరుగుతున్నాయని, కుందూ నది విస్తరణ పనులు, రాజోలి జలాశయం నిర్మాణాలు పూర్తయితే కేసీ కాలువ కింద రెండు పంటలకు దిగుబడి నీరు ఇవ్వవచ్చన్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, అక్కడే ఎరువులు, మందులు, విత్తనాలు లభిస్తున్నాయన్నారు. గత తెదేపా ప్రభుత్వంలో నీటి కోసం ధర్నాలు, పాద యాత్రలు చేశామని, ప్రస్తుత ప్రభుత్వంలో కరవు లేకుండా సుభిక్షంగా ఉందన్నారు. ఉదయం 300 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారని సాయంత్రానికి పెంచుతున్నట్లు అధి కారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ఈఈ తిరుమలేశ్వర్‌రెడ్డి డీఈ బ్రహ్మారెడ్డి, ఏఈ జమాల్ వల్లీ, దువ్వూరు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, చాపాడు ఎంపీపీ లక్షుమయ్య, దువ్వూరు సర్పంచి చెంద్రాయుడు, హరినాథ రెడ్డి, శంకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు విద్యా దీవెన

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త

రాష్ట్రంలోని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాదీవెన అనే పథకాన్ని అమలు చేసి అందరి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం మండలంలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాల ఆవరణం నందు సాంఘిక సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన జగనన్న విద్యాదీవెన కార్యక్రమాన్ని వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గానికి 6024 మంది విద్యార్థులకు 4.04 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని ఆయన అన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ బిడ్డలను ఉన్నత స్థాయిలో చదివించలేక పోతున్న తరుణంలో వారి బాగోగులను పాదయాత్ర ద్వారా గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతిగా నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా తన స్థానాన్ని పదిలం చేసుకొన్నారని ఆయన అన్నారు. ప్రతిఒక్క విద్యార్థిని విద్యార్థి తమ పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చూపించిన అభిమానానికి గుర్తుగా రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు పలికి ఆయనను 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 4 మండలాల కన్వీనర్లు అయిన వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి, పిడి నాగేంద్ర, సుధాకర్‌రాజు, హార్టికల్చర్ కళాశాల డీన్ గోపాల్, ఎంపిటిసి జనార్దన్‌రాజు, మల్లి, అధికారులు శాంఘిక సంక్షేమశాఖ అధికారి, ఎంపిడిఒ నాగార్జున, వశిష్ట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారాయణవర్మ, సిఐ ఎస్.విశ్వనాథ్‌రెడ్డి, పోలి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో విద్యార్థినులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల,

జగనన్న విద్యాదీవెనకు హాజరు కాని అధికారులకు మెమోలు ఇవ్వండి

రైల్వేకోడూరు మండలంలో జగనన్న విద్యాదీవెన కార్యక్రమం జరుగుతున్న తరుణంలో ప్రతిఒక్క ఎంఇఒ, ప్రధానోపాధ్యాయులు హాజరు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి హాజరు కాని ఎంఇఒలకు, ప్రధానోపాధ్యాయులకు తక్షణమే మెమో జారీ చేయాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఎండిఒ సిహెచ్ నాగార్జునను ఆదేశించారు.

గుప్పు మంటున్న...నాటు ఘాటు...!

- మద్యం ధరలు పెరుగడంతో నాటుసారా జోరు - విచ్చలవిడిగా అమ్మి సొమ్ము చేసుకొంటున్న వైనం

- రెండు ప్యాకెట్‌ల ధర రూ.100 - బిందె రూ.10వేలు - చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు

పెద్దతిప్పసముద్రం, ఆగస్టు 11 ప్రభాతవార్త :

సారాను వండుతున్న దృశ్యం

పెద్దతిప్పసముద్రం కర్నాటక బార్డర్ వద్ద అటవీ ప్రాంతం, గుట్టప్రాంతం, తాండాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా విక్రయాలు జోరుగా కొనసాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ మద్యం నాటుసారా నిర్మూళనకై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎస్ఈబిశాఖను ప్రత్యేకంగా రాష్ట్రంలో ఏర్పాటు చేసిన నాటుసారాను అక్రమ మద్యంను అక్రంగా తరలిస్తున ప్యాకెట్లను అరికట్టేందుకు స్పెషల్ ఎన్‌పోర్సుమెంట్ బ్యూరోశాఖను ఏర్పాటు చేశారు. అయితే మండలంకు ఆనుకొని ఉన్న కర్నాటక బార్డర్, మొలకలచెరువు, పిటిఎం, కందుకూరు వంటి ప్రధాన గ్రామాలతో పాటు పలు గ్రామాలు, తాండాలు, గుట్ట, అటవీప్రాంతాల్లో ఎన్ని దాడులు చేసినా విచ్చలవిడిగా పలు ప్రాంతాల నుంచి పట్టణాల వరకు నాటుసారా విక్రయాలు జోరుందుకొంటున్నాయి. నాటుసారా విక్రయాలు జరుపుతూ స్పెషల్ ఎన్‌పోర్స్‌మెంటు బ్యూరోశాఖ అధికారులు దాడులు చేసి ఎన్ని కేసులు పెట్టినా అవి కేవలం కాగితాలకు మాత్రమే పరిమితమయ్యాయనే విమర్శలు వెలుబడుతున్నాయి. నాటుసారా వైపు యువత బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారాను నిర్మూలించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జాగృతి కార్యక్రమాలు ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంది. అయితే ప్రభుత్వ ఆశయం చివరికి నీరుకారి పోతుందనే చందంగా మారింది. నాటుసారా అధిక రేట్లకు అమ్మి సొమ్ము చేసుకొంటున్న వారి భరతం పట్టాల్సిన అధికారులు చూసి చూడనట్లుగా (మిగతా IIవ పేజీలో)

జగనన్న విద్యాదీవెన విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

రాయచోటి, ఆగస్టు 11 ప్రభాతవార్త

జిల్లాలో జగనన్న విద్యా దీవెన కింద 2022 ఏప్రిల్ జూన్ త్రై మాసికానికి సంబంధించి 41,255 మంది విద్యార్థులకు గాను అర్హులైన 37,062 మంది తల్లుల ఖాతాలలో రూ.26.62 కోట్లు జమ చేయడం జరిగిందని కలెక్టర్ గిరీషా పిఎస్ పేర్కొన్నారు. గురువారం బాపట్ల వేదిక నుంచి జగనన్న విద్యా దీవెన పథకం సంబంధించి 2022 ఏప్రిల్-జూన్ త్రై మాసికానికి సంబంధించి అర్హులైన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జగనన్న విద్యా దీవెన పథకం సంబంధించి ఆర్థిక లబ్దిని విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్‌సి సంక్షేమ మరియు సాధికారత అధికారి జాకీర్ హుస్సేన్, వివిధ సంక్షేమ అధికారులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ పేదరికం కారణంగా

వైయూ ఫలితాల్లో రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

ప్రొద్దుటూరు అర్బన్,
ఆగస్టు 11 ప్రభాతవార్త :

యోగివేమన విశ్వవిద్యాలయం డిగ్రీ 1, 3 వ సెమిస్టర్ ఫలితాలలో రాణి తిరుమల దేవి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో మంచి ఫలితాలను సాధిం చారని,కళాశాల ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్ రెడ్డి గురువారం తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్సీ ఫస్ట్ ఇయర్ ఎంఎస్ సీఎస్ విభాగంలో బుం హన్ 9.6,శ్రావణి 9.5,తాజి?యా,రుక్సానా 9.2 సాధించగా,బిఎస్సీ ఫస్ట్ ఇయర్ బయోటెక్ షమ్మిన్ 9.5,సుధా వైష్ణవి 9, ఫస్ట్ బీకామ్ విభాగంలో నాగరాజు 9.3 జీపీఏలు సాధించగా,సెకండ్ ఇయర్ బీకామ్ సీఏ ఫలితాల్లో కౌశర్ నయిమ్ 9.08, వసుధ 9.03,సెకండ్ బీఎస్సీ ఎంఎస్ సీఎస్ విభాగంలో నందిని 9జీపీఏలు సాధిం చారని తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాం డెంట్ తరుణేందు శేఖర్, డైరెక్టర్లు అమర్ నాథ్ రెడ్డి, కృష్ణమూర్తి, సుబ్బారాయు డు, భోధన, భోధనేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

గ్రంథాలయ ఉద్యోగుల పదవివిరమణ వయస్సు పెంపుకు కృతజ్ఞతలు

రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు రాంబాబు, నాదెండ్ల బిజ్జి

ప్రొద్దుటూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త :

రాష్ట్ర గ్రంథాలయ సంస్థల ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సు 60 నుండి 62 సంవత్సరములకు పెంచుతూ జీవో పై సంతకం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాంబాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రాష్ట్ర గ్రంథాలయ సంస్థల ఉద్యోగ సంఘం తరపున విలేకరులకు ప్రకటన విడుదల చేశారు. ఈ సంవత్సరం జనవరి నుండి ప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ వయస్సు 60 నుండి 62 సంవత్సరములకు పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే అన్నారు. ఆ ఉత్తర్వుల ప్రకారం జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగులకు పదవీవిరమణ వయస్సు పెంచడానికి పౌర గ్రంథాలయ చట్టం-1960 కు సవరణ చేయవలసి ఉందన్నారు. ఉద్యోగుల పదవివిరమణ వయస్సు పెంపు కొరకు ఆర్థిక ,న్యాయ శాఖ, విద్యా, గ్రంథాలయ శాఖ మంత్రివర్యుల ఆమోదంతో ముఖ్యమంత్రి ఫైలును పరిశీలించి ఆమోదం తెలపడం సంతోషకరమన్నారు. పదవి విరమణ వయసు పెంపునకు సహకరించిన ప్రభుత్వ సలహాదారులు చంద్రశేఖర్ రెడ్డికి, ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసులుకి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. శివారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

గోపికృష్ణ రమణారెడ్డి సేవలు మరువలేనివి

టిడిపి ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఆగస్టు 11
ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు పట్టణంలో గోపికృష్ణ విద్యాసంస్థ లు స్థాపించి ఎంతోమందికి ఉచిత విద్యను అందించిన స్వర్గీయ కె.వి రమణారెడ్డి సేవలు మరువలేనివని నాటి తాను చేపట్టిన ఉక్కు ఉద్యమానికి ఊపిరిని అందించారని టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి కొనియాడారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా కేవీ రమణారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా కుమారులు ప్రదీప్ కుమార్ రెడ్డి సందీప్ కుమార్ రెడ్డి లు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి సమానులైన స్వర్గీయ రమణారెడ్డి చేసిన సేవలు సమాజం మరిచిపోలేనివి అన్నారు. స్వర్గీయ రమణారెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ తనయులు ప్రదీప్ కుమార్ రెడ్డి సందీప్ కుమార్ రెడ్డి లు ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థము ఐదు రోజులు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. రక్తదాన శిబిరం, విద్యార్థులకు కావలసిన మెటీరియల్ తో కూడిన కిట్స్, సుమారు 1000 మొక్కలు నాటే కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం, అంగవైకల్య విద్యార్థులకు చదువుకు సంబంధించిన మెటీరియల్‌తో కూడిన కిట్స్ పంపిణీ చేయడం లాంటి కార్యక్రమాలు సమాజ సేవకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రా రెడ్డి, గౌరీ శంకర్, గురు కుమార్, రవి, గౌస్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

వైయూ డిగ్రీ ఫలితాల్లో వెంకటేశ్వర విద్యార్థుల విజయభేరి

ప్రొద్దుటూరుఅర్బన్, ఆగస్టు 11
ప్రభాతవార్త :

స్థానిక గీతాశ్రమం వీధిలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం విడుదల చేసిన 1,3 వ సెమిస్టరు ఫలితాల్లో టాన్ ఫస్ట్‌గా నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ ఎం. హరినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ థర్డ్ ఇయర్ ఫలితాల్లో బిఎస్సీ బిజెడ్సీ బయోటెక్నాలజీ విభాగంలో నందిని ప్రియ 9.7,బిఎస్సీ ఎంఎస్సీఎస్ విభాగంలో శ్రావణి 9.7 జీపీఏతో టాన్ ఫస్ట్ గా నిలిచారు.ఇదే విభాగంలో హైందవి 9.4,చంద్రకళ 9.4,ప్రియాంక 9.3 సాధించారని తెలిపారు.బిఎస్సీ బిజెడ్సీ విభాగంలో షన ఆయేషా 9.6,నీహా నాయక్ 9.2, అఫ్రిన్ 9.1 సాధించారు.బికామ్ కంప్యూటర్ విభాగంలో సోని 9.2 సాధించారు.డిగ్రీ ఫస్ట్ ఇయర్ బిఏసీ ఎంఎస్సీఎస్ విభాగంలో లావణ్య 9.6,మహిన్ 9.2 సాధించారు. బిఎస్సీ ఎంపీసీఎస్ విభాగంలో లక్ష్మి ప్రసన్న 9.5,హాబీబున్నీసా 9.1 సాధించారు. బికామ్ కంప్యూటర్ విభాగంలో పర్వీన్ 8.2,బిబిఏ విభాగంలో సుష్మ 7.8 జీపీఏ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరెడ్డి, ఇంచార్జ్ ప్రిన్సిపల్ రామమోహన్, శ్రీకాంత్ రెడ్డి, భోధన, భోధనేతర సిబ్బంది అభినందించారు.

మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలోని పరిశోధక విద్యార్థిని రాజోలి వాసంతికి డాక్టరేట్

ప్రొద్దుటూరుఅర్బన్, ఆగస్టు 11 ప్రభాతవార్త :

స్థానిక వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలోని పరిశోధక విద్యార్థిని రాజోలి వాసంతికి యోగివేమన విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. మోకానికల్ ఇంజనీరింగ్ శాఖ ఆచార్యులు జయచంద్రారెడ్డి పర్యవేక్షణలో యాన్ ఎక్స్ పెరిమెంటల్ ఇన్వెస్టిగేషన్ ఆన్ ది పెర్ఫార్మెన్స్ ఆఫ్ పెరాబోరిక్ ఆఫ్ సోలార్ కలక్టర్ ఆపరేటింగ్ విత్ నాన ఫ్లూయిడ్స్ అండ్ ఇన్సర్ఫ్ అను అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు.

ప్రజాసేవలో భూమిరెడ్డి సూర్య మరో ముందడుగు

అందరికీ అందుబాటులో సొంత కార్యాలయం ప్రారంభం

ప్రొద్దుటూరుఅర్బన్, ఆగస్టు 11 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరుకు చెందిన యువ నాయకులు సేవా తత్పరులు భూమిరెడ్డి సూర్య ప్రతాప రెడ్డి గురువారం ఉదయం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా తన సొంత కార్యాలయాన్ని ప్రారంభించి మరో ముందడుగు వేశారు. మరింత సేవా కార్యక్రమాలు నిర్వహించే దిశగా అందరికీ అందుబాటులో భూమిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి తన సొంత కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి సూర్య అభిమానులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ఘర్షణ కేసులో ముద్దాయికి జైలు శిక్ష

రాజుపాళెం,ఆగష్టు 11,ప్రభాతవార్త.

మండల పరిధిలోని అయ్యవరిపల్లె గ్రామానికి చెందిన నూకనబోయిన రవీంద్ర అనే ముద్దాయికి గురవారం ప్రొద్దుటూరు కోర్టు 4నెలలు జైలు శిక్ష లేక రూ.30వేల జరిమానా విదించినట్లు యస్ఐ కృష్ణరాజునాయక్ తెలిపారు. అయ్యవారిపల్లె గ్రామంలో 2014 సంవత్సరం సుబ్బరాజు, ముద్దాయి రవీంద్రలు ఘర్షణ పడ్డ విషయంలో రాజుపాళెం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయినది. ఈవిషయమై గురువారం కోర్టు ఇచ్చిన తీర్పు రవీంద్రకు శిక్షణ విధించినది.

ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు

కడప లీగల్, ఆగస్టు 11,
ప్రభాతవార్త:

ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా భారతదేశానికి స్వాతంత్యం సిద్ధించి 75 సంవత్సరాలు సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు, మరియు ర్యాలీ నిర్వహించారు. కడప సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి ఎస్.కవిత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు నగరంలోని అప్సరా సర్కిల్‌లో ఉన్న ఏపీజీబీ ఆవరణలో మహిళల హక్కులు మరియు వైవాహిక సమస్యల రక్షణ అనే అంశాలపైన న్యాయ విజ్ఞాన సదస్సు గురువారం నిర్వహించారు. అనంతరం చెన్నూరులో ఉన్న జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థినిలు, హెడ్మాస్టర్, ఉపాధ్యాయినీలు, పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి దృష్టికి తీసుకు రావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ రీజనల్ మేనేజర్ శ్రీదేవి, చీఫ్ మేనేజర్ కామేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజల నుండి నిరాధారమైన ఆరోపణలు లేకపోవడమే జగన్ పాలనకు నిదర్శనం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఆగస్టు 11
ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజల వైపు నుండి నిరాధారమైన ఒక్క ఆరోపణ లేకపోవడమే జగన్ పాలన దర్శక పాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే రాచమల్లు పేర్కొన్నారు. స్థానిక 21 వ వార్డు మోడంపల్లిలో కౌన్సిలర్ కొవ్వూరు స్వాతి వైసీపీ ఇన్చార్జి కొవ్వూరు కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల అమలు తీరు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు నూటికి ఒక్కరో ఇద్దరో తప్ప సంక్షేమ పథకాలపై సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి వెళ్లే క్రమంలో ప్రజల నుండి నిరాధారమైన ఒక్క ఆరోపణ రాకపోవడం జగన్మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతుందన్నారు. అర్హత అన్న ప్రతి పేదవాడికి సంక్షేమం అందుతుందన్నారు 21వ వార్డులో నూటికి 90% విద్యకు సంబంధించిన సంక్షేమ పథకాలు లబ్ది చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి కౌన్సిలర్ వరిపుటి ఓబులరెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి కాకర్ల నాగ శేషారెడ్డి బండారు సూర్యనారాయణ అక్రమ్ మహమ్మద్ గౌస్ మరియు వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అనుమతి లేకుండా జీపీఎఫ్ డబ్బులు వాడుకోవడం అన్యాయం

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కార్ రావు

కడప కార్పొరేషన్, ఆగస్టు 11,
ప్రభాతవార్త:

ఉద్యోగుల పెండింగ్ బకాయిలు, ఆర్థిక ప్రయోజనాలు తక్షణమే విడుదల చేయాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కార్ రావు డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ నాటికి ఇవ్వాల్సిన రెండు డీఏలు వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయి సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు విధానాన్ని రద్దు చేయాలని తెలిపారు. పీహెచ్‌సీలో సిబ్బంది కుదింపు అంశం జనాభా ప్రాతిపదికన మాత్రమే జరిగేలా 143 జీవో సవరణలు చేయాలని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఏఎన్ఎంలను నియమించడం చట్ట విరుద్ధమని ఆ ప్రక్రియకు స్వస్తి పలకాలన్నారు. అనవసరపు మొబైల్ అప్లికేషన్లు, ఆన్‌లైన్ అప్‌లోడింగ్ విధానాన్ని తొలగించాలన్నారు. 20 సంవత్సరాల నుంచి డీఎస్సీ ద్వారా రూల్ ఆఫ్ రిజిస్ట్రేషన్‌ను, పరీక్ష విధానం, మెరిట్ ద్వారా ఎంపికైన కాంట్రాక్టు ఉద్యోగులను సీఎం హామీ మేరకు క్రమబద్ధీకరించాలని పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరిస్తామన్న హామీపై సీఎం చిత్తశుద్ధి చూపించాలని కోరారు. ఆఉసీడీఎస్ సూపరింటెండెంట్ పోస్టు మంజూరు చేయాలని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీకాంత్‌రాజు, కార్యదర్శి రఘురామ నాయుడు, జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్, కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, నగర అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ ప్రసాద్, నాగరాజు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, ఏపీ డీఎస్సీ కాంట్రా క్టు పారా మెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

గుప్పు మంటున్న...నాటు ఘాటు...!

(మొదటి పేజీ తరువాయి)

సారా బట్టి, సారాప్యాకెట్లు

వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు వెలువడుతున్నాయి. కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో అయితే ఇండ్లలోనే ఒండుతున్నారు. గుట్టప్రాంతాల్లో విచ్చలవిడిగా అమ్ము తున్నా సంబంధిత అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అయితే గుడి, గోపురాల మద్యనే చెట్ల కింద కుండలో పెట్టుకొని మరి అమ్ముతున్నారంటే సంబంధిత వ్యవస్థ ఏమాత్రం నిఘా ఉంచారో అర్థమవుతోంది. ప్రస్తుతం మద్యం ధరలు పెరగడంతో సారా ప్యాకెట్లకు డిమాండ్ ఏర్పడింది. రెండు ప్యాకెట్ల సారా ధర రూ.100లు విక్రయిస్తున్నారు. బిందె ధర రూ.10వేలవరకు విక్రయిస్తున్నారు. కొన్ని సంవత్సరాల నుంచి అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేసినా వారిలో ఎలాంటి చలనం లేకుండా గుప్పుమంటూ నాటుసారా వండుతూనే ఉన్నారు. ఈ ఘాట్‌కు యువత కిక్కుఎక్కిపోతున్నారు. ప్రతిరోజూ దాడులు చేసి నాటుసారా నిర్మూళన చేసి సమాజరహితంగా తీర్దిదిద్దుతామని చెబుతున్న మాటలు కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆరోపణలు ఉన్నాయి. మరో వైపు రాత్రి సమయంలో కర్నాటక రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యం తరలిస్తూ దొడ్డిదారిన వెళ్ళి అమ్ముతున్నట్లు తెలిసింది. అక్రమ మద్యానికి అడ్డుకట్ట వేయాలనే ప్రభుత్వ ఆశయంకు మరికొంత మంది ఎస్ఈబి శాఖలో పనిచేస్తున్న అధికారులు కొమ్ముకాస్తూ మామూలు ముత్తలో మునిగి తెలుతూ జోబులు నింపుకుంటున్నారనే విమర్శలు వెలువడుతున్నాయి.

మున్సిపాలిటీ ప్రజలకు ఇచ్చిన మాట ఏమైంది

(మొదటి పేజీ తరువాయి)

వేస్తున్నారు. గతంలో బద్వేలులో ఉండే చెత్తా చెదారం అంతా మున్సిపాలిటీ వారు నాగుల చెరువులో వేసేవారు. ఈ మధ్య కాలంలో వేరే ప్రాంతంలో డంపింగ్ యార్డ్‌లో వేస్తున్నారు. ఇలా మంచి చెరువును ఉపయోగించుకోక పోవడంతో పూర్తిగా కబ్జాలకు గురవుతోంది. దీని వల్ల ఎంతో ఉపయోగం ఉందని బద్వేలు ప్రజలు చెబుతున్నా ప్రజా ప్రతినిధులు మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెడితే అధికారులు పరుగులు పెట్టి నాగుల చెరువు అభివృద్ధికి పాటుపడుతారు. ప్రజలకు ఇచ్చిన మాటలు నెరవేర్చడంలో పాలకులు విఫలమవుతున్నారు. ప్రస్తుతం వచ్చిన రూ.130 కోట్లు నిధులలో నాగుల చెరువుకు ఖర్చు చేస్తారని ఊహాగానాలున్నప్పటికీ వాటిపైన పట్టించుకునే నాధుడే లేరు. రోడ్లు మీద రోడ్లు వేస్తున్నారు తప్ప, ఒక్కటైనా పటిష్టంగా నిర్మాణం చేపట్టిన దాఖలాలు లేవు. రోడ్లు మళ్లీ నాలుగేళ్లు తరువాత కొత్త రోడ్లు వేయక తప్పదు. అదే నాగుల చెరువును అభివృద్ధి చేస్తే తరాలకు ఉపయోగపడే విధంగా కనపడుతుంది.

నాగుల చెరువులో దుర్వాసన : నాగుల చెరువులో వ్యర్థ పదా ర్థాలు వేయడం వల్ల దుర్వాసన వెదజల్లుతోందని, దీని వలన అటు వైపు వెళ్ళే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడిందని మానుగుంట రవి శంకర్ అన్నారు. నాగుల చెరువును సుందరీకరణగా మారిస్తే ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసుకునేందుకు పట్టణ ప్రజలకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దీనికి తోడు చెరువులో మట్టిని తోలుతూ కొద్ది కొద్దిగా ఆక్రమణకు గురి చేస్తున్నారని, పట్టణ నడిబొడ్డున ఉన్న చెరువును ఆక్రమిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని రవి శంకర్ పేర్కొన్నారు.

ఈ క్రాప్ జాయింట్ అజమాయిషి మీద అవగాహన సదస్సు

మైదుకూరు, ఆగస్టు 11
ప్రభాతవార్త :

మైదుకూరు మండలంలోని తహసీల్దారు కార్యాలయంలో గురువారం మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ, రెవెన్యూ సిబ్బంది పంట నమోదు జాయింట్ అజమాయిషి మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఈ ఖరీఫ్ సీజన్‌కు పంట నమోదు, రెవెన్యూ, వ్యవసాయశాఖ జాయింట్ అజమాయిషిలో జరుగుతుందని ఎటువంటి పొరపాట్లు జరగకుండా అలాగే పంట వేసిన ప్రతి రైతుకు ఈ క్రాప్‌నందు పంట నమోదు చేయాలని తెలిపారు. పంట నమోదు చేయించకోవడం వల్ల రైతు భరోసా, పెట్టుబడి రాయితీ, పంటల బీమా, పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించడం, సున్నా వడ్డీ పంట రుణాలు వంటి ప్రభుత్వ పథకాలు అమలు జరుగుతుదని నమోదు చేసుకోకపోతే ఈ పథకాలు అందవని రైతులకు వివరించారు. ఈ కర్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి. ప్రసన్న, డిప్యూటి తహసీల్లార్లు మల్లిఖార్జున, ఆలీఖాన్, ఆర్.ఐ.లు, విఆర్వోలు, విఎఎ, విహెచ్‌ఓలు పాల్గొన్నారు.

విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే పని నేర్పిస్తున్నాడు..

- ప్రమాదకరంగా రోడ్డుపై నుంచి నీళ్లు తెస్తున్న విద్యార్థులు

కమలాపురం, ఆగస్టు 11,
ప్రభాతవార్త:

విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు విద్యార్థులకు పనులు నేర్పించడం కమలాపురం పట్టణంలోని అప్పాయపల్లి గ్రామంలో ఉన్న ఎలిమెంటరీ స్కూలులో జరుగుతోంది. ఉపాధ్యాయులు జాకీర్ హుసేన్ విద్యార్థులతో నీరు పోయిస్తున్నారని విద్యార్థులే చెప్పడం విశేషం. విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించాల్సింది పోయి బేల్దారికి సరిపోయే విధంగా కాంక్రీట్ పిల్లర్లకు నీళ్లు పోయిస్తున్నారు. అది కూడా చాలా లోతులో ఉన్న కడ్డీలు వేసి ఉన్న పిల్లర్లకు విద్యార్థులతో నీళ్లు పంపించడం చాలా ప్రమాదకరం. అలాంటిది ఆ ఉపాధ్యాయులు ఎందుకలా విద్యార్థులతో పని చేయించాల్సిన అవసరం ఏముందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. తమ పిల్లలకు ఏమైనా జరిగితే అందుకు బాధ్యత ఎవరు వహిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కారకులైన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పై అధికారులకు తెలియజేసి తగిన చర్యలు తీసుకుంటామని మండల విద్యా శాఖాధికారి జాఫర్ సాదిక్ తెలిపారు.

చౌటపల్లెలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమాలు

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 11,
ప్రభాతవార్త:

ప్రభుత్వం చేపడుతున్న ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం చౌటపల్లి అనంతపురం కురునూతల గ్రామాల్లో హర్ ఘర్ తిరంగ కార్యక్రమాలు చేపట్టారు. చౌటపల్లె, అనంతపురం గ్రామాల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌటపల్లె చెరువులో అమృత్ సరోవర్ పథకం కింద పనులు చేస్తున్న ఉపాధి హామీ పథకం సిబ్బంది ఉపాధి కూలీలు త్రివర్ణ పతాకాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి ఏపీవో పెంచలయ్య, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి స్వాతంత్ర్య సమరయోధుల గురించి వివరించారు. అమృత్ సరోవర్ పథకం కింద ఎంపికైన చెరువులకు హారతులు ఇచ్చి జెండా వందనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఈ వెంకట పతి, ఉపాధి టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

డెంగీ కేసుల నివారణకు ప్రజలు సహకరించాలి

జిల్లా మలేరియా అధికారి బి.వేణుగోపాల్

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 11, ప్రభాతవార్త:

డెంగీ జ్వరాలు వచ్చిన వారు వెంటనే వైద్యులను సంప్రదించి వైద్య సిబ్బందికి సహకరించాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్తపల్లి హరిజనవాడలో డెంగీ కేసు నమోదైంది. ఈ సందర్భంగా మలేరియా అధికారి గ్రామంలో పర్యటించి డెంగీ జ్వర పీడితులను రక్త నమూనాలు సేకరించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగీ, మలేరియా, గన్యా వంటి వ్యాధులు దోమల వల్ల ప్రభలుతాయని ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామాల్లో రెండు రోజులు వైద్య శిబిరాలు కొనసాగించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ప్రజలు నిర్లక్ష్యంగా ఉండకుండా జ్వరం రాగానే ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రక్తపరీక్షలు ఉచితంగా చేయించుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, లార్వా సర్వే పీవర్స్ సర్వే నిర్వహిస్తూ ప్రజలకు డెంగీ, మలేరియాపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మలేరియా, సబ్ యూనిట్ అధికారి ప్రసాద్ యాదవ్, రవీంద్ర, వైద్య సిబ్బంది ఉమా, విమలమ్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దువ్వూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త:

దువ్వూరుకు సమీపంలోని క్రీస్తురాజపురం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పవన్‌కల్యాణ్ (25) అనే యువకుడు మృతి చెందినట్లు ఎస్సై కేసీ రాజు తెలిపారు. కడపలోని బాలాజీనగర్‌కు చెందిన పవన్ కల్యాణ్ దువ్వూరుకు వచ్చి తన పని ముగించుకొని తిరిగి కడప వెళ్తుండగా క్రీస్తురాజపురం వద్ద మైదుకూరు నుంచి ఆళ్లగడ్డకు వెళ్లే తుఫాను వాహనం అతి వేగంగా ఢీకొంది. దీంతో మోటారు సైకిల్‌పై వెళ్తున్న పవన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించామన్నారు.

గొలుసు చోరీ

మండల పరిధిలోని బుక్కాయపల్లె గ్రామం వద్ద గురువారం సుశీలమ్మ అనే మహిళకు చెందిన బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి లాక్కెళ్లినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై కేసీ రాజు తెలిపారు. గ్రామంలో నిలబడి ఉన్న మహిళ గొలుసును సుమారు 25 సంవత్సరాల వయసు గల యువకుడు లాక్కెళ్లాడని, బంగారు 2.5 తులాలు ఉంటుందని ఈ మేరకు కేసు నమోదు చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

74 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు

దువ్వూరు, ఆగస్టు 11,
ప్రభాతవార

గోవులు తల్లి లాంటివి

– గోశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఓబులవారిపల్లె, ఆగస్టు 11, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం పెద్ద ఓరంపాడు పంచాయతీలో ఉన్న శ్రీగౌరీ, సిద్ధేశ్వర దేవస్థానం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన గోశాలను గురువారం ప్రముఖ వైఎస్ఆర్సీపీ నాయకులు ముక్కా ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవులు తల్లి లాంటివని, గోవులకు పూజ చేయడం, వాటికి రక్షణ కల్పించడం, గోవులను పెంచడం వల్ల కార్బన్డైయాక్సైడ్ తగ్గిపోవడంతో పాటు ఆక్సిజన్ విడుదల అవుతుందని గోవుల వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని అందువల్ల ప్రతి ఒక్కరూ వ్యవసాయం ఉన్న రైతులు గోవులను పెంచి గోమాతను రక్షించాల్సిన బాధ్యత మనందరిదన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కా మధుసూదన్‌రెడ్డి, ముక్కా సాయి వికాస్‌రెడ్డి, సాయివిశాల్‌రెడ్డి, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

– ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

రామాపురం, ఆగస్టు 11ప్రభాతవార్త:

రామాపురం మండల పరిధిలోని బాలయోగి గురుకుల పాఠశాల నందు విద్యార్థులకు ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు వి. వినయ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం పాఠశాల సందర్శించి విద్యార్థులతో మాట్లాడిన అనంతరం విలేకరులతో వినయ్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులుకి కనీస వసతులు కూడా లేవు విద్యార్థులు చదువు చెప్పే తరగతి గదుల్లోనే చదువుకుంటూ అక్కడే పడుకొని అక్కడే పరిస్థితి ఉంది. త్రాగునీటి సమస్య కూడా ఉంది. స్కూల్ క్యాంపస్ అంతా కంప చెట్లు, పిచ్చిమొక్కలతో నిండి ఉంది. దాని వల్ల విద్యార్థులు దోమలు, పాములతో భయంతో ఉన్నారు. 400 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలలో కనీసం తాగు నీటి బోరు కూడా లేదు. అలాంటి పరిస్థితులలో పాఠశాల ఉంది. పాఠశాలకు బిల్లులు రాకపోవడం వల్ల పెండింగ్‌లో ఉన్న నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి త్రాగునీటి వసతి కల్పించాలి. పాఠశాల సమస్యలన్ని పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐగా ఉన్నత అధికారులకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు నవీన్, రెడ్డెప్పరెడ్డిలు పాల్గొన్నారు.

జాతీయ జెండాతో అమృత సరోవర్ వారోత్సవాలు

రామాపురం, ఆగస్టు 11ప్రభాతవార్త:

మండలంలోని సుద్దమల పంచాయతీ పరిధిలోని ఓబులోరెడ్డి చెరువు కట్టపై గురువారం జాతీయ జెండాతో ఉపాధి సిబ్బంది, విద్యార్థులు ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో రాయచోటి అన్నమయ్య జిల్లా ద్వామా పీడి శివప్రసాద్, ఎంఈవో రామకృష్ణుడు, ఎపివో సురేంద్రనాథ్ రెడ్డి, ఉపాధి సిబ్బ ంది, కూలీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన ముప్వన్నెల జెండాలు

పులివెందుల, ఆగస్టు 11, ప్రభాతవార్త :

ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గురువారం పులివెందులలో విద్యార్థిని, విద్యార్థులు త్రివర్ణ పతాకాలను రెపరెపలాడించారు. పట్టణంలోని ఆయా కళాశాలలు, పాఠశాలలకు చెందిన వేలమంది విద్యార్థిని, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. భారతదేశ ఐక్యతను చూసి దేశాలన్నీ గర్వించేలా భోలో స్వతంత్ర భారత్ మాతాకీ జై అంటూ కళాశాల విద్యార్థులు నినదించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల గురించి స్మరించుకున్నారు. కార్యక్రమంలో పులివెందుల పురపాలిక కమీషనరు నరసింహారెడ్డి, విద్యాధరి విద్యాసంస్థల ఛైర్మన్ భానుప్రకాష్, బీజేపీ కిసాన్‌మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

33వ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండేందుకే వైసీపీ కార్యాలయం

కడప కార్పొరేషన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జగన్ సర్కార్ ఎప్పుడూ ముందు ఉంటుందని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా పేర్కొన్నారు. గురువారం 33వ డివిజన్ ఇన్‌ఛార్జి గౌస్‌బాషా (చాక్లెట్) స్థానిక శివలింగం బీడీ సర్కిల్ వద్ద వైసీపీ కార్యాలయం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 33వ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి డివిజన్ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెర్ జ్యువెలర్స్ అధినేత అల్లాబకాష్, ఉమేర్, వైసీపీ నాయకులు అష్జల్‌ఖాన్, సుభాన్‌బాషా, కార్పొరేటర్లు షంషీర్, అలీ అక్బర్, కమాల్‌బాషా, ఎస్.జిలానీ, ఎన్నారై బాబు, అన్సర్ వల్లీ, కార్పొరేటర్ సూర్యనారాయణరావు, కోఆప్షన్ మెంబర్ జహీర్, పవర్ అల్తాఫ్, ఆఫీజుల్లా, బాలకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, రామ్‌లక్ష్మణ్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్, నాయకులు దేవిరెడ్డి, ఆదిత్య, రత్నకుమారి, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడికి పరామర్శ

వేంపల్లె, ఆగస్టు 11, ప్రభాతవార్త :



వేంపల్లె మండలంలోని ముతుకూరు గ్రామానికి చెందిన ఆదర్శ రైతు గంగిరెడ్డి అల్లుడు సుబ్బారెడ్డి కొన్ని రోజుల క్రితం కావేరి నదీ జలాల ప్రవాహానికి కొట్టుకుపోయి గల్లంతయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ బీటెక్ రవి గురువారం ముతుకూరుకు వెళ్లి గంగిరెడ్డిని పరామర్శించారు. ఈ విషయాన్ని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని బీటెక్ రవి హామీఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు సింగారెడ్డి రామమునిరెడ్డి సీనియర్ నాయకులు పక్కీరారెడ్డి, జయరాము, లక్ష్మీనారాయణరెడ్డి, రామ్మోహన్, రోశిరెడ్డి, పాపిరెడ్డి, మహమ్మద్, డక్కారమేష్ పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన చెంచులక్ష్మి

వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

రామాపురం, ఆగస్టు 11ప్రభాతవార్త:

కర్నూలు – చిత్తూరు జాతీయ రహదారిలో మండల పరిధిలోని గువ్వల చెరువు వద్ద గురువారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ జయరాములు తెలిపారు. గువ్వలచెరువు గ్రామం రెడ్డివారిపల్లి ఎస్టీ కాలనీకి చెందిన ఎం. చెంచులక్ష్మీ గువ్వలచెరువుకు నడుచుకుంటూ వస్తుండగా కడప నుంచి రామాపురం వైపు వస్తున్న ఎపి04 ఏవై 3555 నెంబర్ గల కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. గువ్వలచెరువు నుండి రామాపురం వస్తున్న ఎక్సెల్‌లో మరో వ్యక్తి వస్తుండగా ఎపి39 హెచ్ఎక్స్ 3777 నెంబర్ గల కారు ఢీకొనడంతో ఎక్సెల్‌లో పోయే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 సాయంతో కడప రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆజాదీకా గౌరవ్ యాత్రను జయప్రదం చేయండి

బద్వేలు అర్బన్, ఆగస్టు 11 ప్రభాతవార్త :

భారత కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా చేస్తున్న ఆజాదీకా గౌరవ్ యాత్ర నేడు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి పోరుమామిళ్ళ రోడ్‌లోని మహాత్మా గాంధీజీ విగ్రహం వద్ద నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా సిద్ధవటం రోడ్‌లోని ఫైర్ ఆఫీస్ సర్కిల్‌లో ఉండే రాజీవ్ గాంధీ విగ్రహం వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా॥ నర్రెడ్డి తులసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావుతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు హాజరవుతున్నారని కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.బాషా తెలియజేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేయుచున్న పాదయాత్రకు సంఘీభావంగా బద్వేలులో ఈ యాత్ర చేపట్టడం జరుగుతుందని, కావున ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

సభ్యత్వ నమోదు

జమ్మలమడుగు, ఆగస్టు 11, ప్రభాతవార్త:

మైలవరం మండలం కల్లుట్ల పంచాయతీ పరిధిలోని టి. కంబాలదిన్నెలో గురువారం జ మ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్య క్రమం ప్రారంభించారు. యు వకులు, మహిళలు ఉత్సాహవంతంగా సభ్యత్వం చేయించుకున్నారని తెదేపా నాయకులు తెలిపారు. సభ్యత్వ ముఖ్య ఉద్దేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడు పార్టీని నమ్ముకొని సభ్యత్వం తీసుకున్న వారికి ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు ఆలోచించి బీమా సౌకర్యం కల్పించారన్నారు. ఈ కార్యక్ర మంలో రామకృష్ణారెడ్డి, రంగస్వామిరెడ్డి, గురివిరెడ్డి, ఆచారి, ప్రతాప్‌రెడ్డి, మది ్దలేటిరెడ్డి, వెంకట రామిరెడ్డి, నాగేశ్వరరావు, నారాయణరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, విష్ణు మహేశ్వర్‌రెడ్డి, ఓబులేసు, ఎల్లయ్య, నాగేంద్ర ప్రసాద్, సుబ్బరాయుడు, శివరామయ్య, ఐటీడీపీ సభ్యులు గణేష్‌రెడ్డి, జితేంద్ర, గౌస్‌పీర్, కల్లుట్ల, ఎ.కంబాలదిన్నె, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

వేంపల్లె, ఆగస్టు 11, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలని తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన వేంపల్లె తహసీల్దారు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఆగస్టు 1 నుంచి దేశ వ్యాప్తంగా ఓటరు కార్డులకు ఆధార్ అనుసంధానం ప్రారంభం అయిందన్నారు. ఓటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలన్నారు.

సామాజిక భద్రత కల్పించడం అభినందనీయం

పులివెందుల, ఆగస్టు 11, ప్రభాతవార్త :

నాయీ బ్రాహ్మణులను వారి సామాజిక వర్గాన్ని కిం చపరిచే పదాలను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని నా యీబ్రాహ్మణ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు భవ్య పేర్కొన్నారు. పులివెందులలో గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భవ్య మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల ఆవేదనను అర్థం చేసుకుని వారి సామాజిక వర్గాన్ని కించపరిచే పదాలను నిషేధించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయీబ్రాహ్మణ అధ్యక్షుడు జగన్, వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, పాల్గొన్నారు.

ఘనంగా ఆజాదికా మహోత్సవ్ ఉత్సవాలు

ములకల చెరువు, ఆగస్టు 11, ప్రభాతవార్త:

మండలంలని అన్ని గ్రా మ పంచాయతీల్లో ఆజాదికా అమృత్ మహోత్సవ్ ఉత్సవా లు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమేష్‌బాబు, తహ సీల్దారు శ్రీనివాసులు అన్నారు. గురువారం మండలంలోని పత్తికోట గ్రామ పంచాయతీలో ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా మహిళలతో ర్యాలీ నిర్వహించారు. ఆగస్టు 15 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం హరి, సర్పంచి మనోహరమ్మ, కేశవరెడ్డి, ఎంపీటీసీ నరసింహులు,నాయకులు నాగిరెడ్డి, రెడ్డిశేఖర్ పాల్గొన్నారు.

సారా ఊట ధ్వంసం

ములకల చెరువు, ఆగస్టు 11, ప్రభాతవార్త:

ములకల చెరువు ఎస్ఈబీ కార్యాలయం పరిధిలో నిర్వహించిన దాడుల్లో సారా ఊట ధ్వంసం చేసినట్లు ములకల చెరువు ఎస్ఈబీ సీఐ మల్లిక తెలిపారు. సీఐ మల్లిక కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దమండ్యం మండలంలోని ఎన్‌వోపీ తాండాలో నిర్వహించిన దాడుల్లో 400 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఎవరైనా తండాల్లో సారా తయారు చేసినట్లు సమాచారం వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

అన్నలకు రక్షణ రాఖీ

కడప వైద్య విభాగం, ఆగస్టు 11, ప్రభాతవార్త:

ప్రతి అన్నకు రక్షణ రాఖీ అని టీడీపీ జిల్లా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు అన్నారు. కోఆపరేటీవ్ కాలనీలో ఉన్న వారి నివాసం నందు టీడీపీ నగర మహిళా అధ్యక్షురాలు మురికినాటి సునీత అమీర్‌బాబుకు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా అమీర్‌బాబు మాట్లాడుతూ అక్కా చెల్లెమ్మలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక కార్యనిర్వాహక కార్యదర్శి అబ్దుల్ రాయల్ కరీముల్లా, 1వ డివిజన్ ఇన్‌ఛార్జి మురికినాటి ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై రెపరెపలాడుతున్న ముప్పవెన్నెల జెండా

సంబేపల్లి, ఆగస్టు 11ప్రభాతవార్త:

ఆజాద్ దిక అమృత మహోత్సవంలో భాగంగా దేశ ప్రధాని నరేంద్రమోడి ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని పిలుపునివ్వడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు 75 సంవత్సరాల సాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జెండా ఎగురవేస్తున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ఇంటిపై ముప్పెన్నెల జెండాను ఎగురవేశారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైతం తమ గృహాలపై జెండా ఎగురవేసి ఆజాదిక అమృత మహోత్సవాలు జరుపుకోవడం విశేషం.

ఆటో మీదపడి ఆటోడ్రైవర్ మృతి

పెద్దతిప్పసముద్రం, ఆగస్టు 11 ప్రభాతవార్త :

ఆటో తోలుకుంటూ జీవనం సాగిస్తున్న ఓ డ్రైవర్ గురువారం అదే ఆటోకిందపడి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకొంది. ఇందుకు సంబంధించిన కుటుంబసభ్యుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. మండలంలోని కందుకూరు గ్రామ పంచాయితీ అగ్రహారంకు చెందిన శంకర్(39)ఆటో జీవనాధారంగా చేసుకొని కుటుంబపోషణ చేసుకునేవాడు. దీంతో బుధవారం సాయంత్రం బాదుగ నిమిత్తం కర్నాటక ఏలూరుకు బయలుదేరి వెల్ళాడు. తిరుగు ప్రయాణంలో ఆటోను వేగంగా తిప్పుడంతో ప్రమాదవశాత్తు శంకర్‌పై ఆటోపడి గాయాలు అయ్యాయి. ఇతను దివ్యాంగుడు కావడంతో ఆటోను కంట్రోల్ చేయలేక కిందపడినట్లు స్తానికులు తెలిపారు. స్థానికులు బాగేపల్లి ప్రభుత్వాసుపత్రికి గాయపడిన శంకర్‌ను తరలించారు. ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిసింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు కలరు. దివ్యాంగుడు అయినా కుటుంబాన్ని పోషించేవాడని ఇతని మృతితో పెద్దదిక్కును కోల్పాయామంటూ బోరున విలపించారు.

సచివాలయంను తనిఖీ చేసిన ఎంపిపి

పెద్దతిప్పసముద్రం, ఆగస్టు 11 ప్రభాతవార్త :

మండలంలోని మడబూరు పంచాయితీలోని అమూల్‌దార్లవారిపల్లె సచివాలయాన్ని ఎంపిపి మహమ్మద్, సర్పంచ్ భాస్కర్‌నాయుడులు గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేటట్లు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. వైకాపా పాలన వచ్చి మూడేళ్ళుపైబడిన ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకాలు ప్రజలకుచేరుకున్నాయన్నారు. ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి నియోజకవర్గ ప్రజల కోసం శ్రమించి అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజల వద్దకు వెలుతున్నారని ఆయన తెలిపారు. అనంతరం సచివాలయ సిబ్బంది పనితీరు చేసి సంతోషించారు. ఎంపిపి, సర్పంచ్‌లతో పాటు ఆనందరెడ్డి, వాటర్‌షెడ్ ఛైర్మెన్ శ్రీనివాసులురెడ్డి, వైసిపి నాయకులు వెంకటరమణ, పక్కర్దిన్‌లు పాల్గొన్నారు.

హెల్త్ సూపర్‌వైజర్ సావిత్రికి పదోన్నతి

మదనపల్లె, ఆగస్టు 11 ప్రభాతవార్త :

రూరల్ మండలంలోని బొమ్మనచెర్వు ప్రాథమిక హెల్త్ సెంటర్‌లో హెల్త్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న పి.సావిత్రికి ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. హెల్త్ ఎడ్యుకేటర్‌గా పదోన్నతి కల్పించి చిత్తూరుజిల్లా బైరెడ్డిపల్లె పిహెచ్‌సికి బదిలీ చేశారు. బొమ్మనచెర్వు పిహెచ్‌సిలో ఆమె మూడేళ్ళ పాటు హెల్త్ సూపర్‌వైజర్‌గా పనిచేసి ఆ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించి పలువురి మన్ననలు పొందింది.

అన్నా చెల్లెల బంధం ఎప్పటికి మరువలేం

ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి

వాల్మీకిపురం, ఆగష్టు 11 :ప్రభాతవార్త

అన్న చెల్లెల బంధం ఎప్పటికి మరువలేం అని ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి అన్నారు. స్థానిక పంచాయితి కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల మహిళలు రాఖి పండుగ సందర్భంగా ఆయనకు రాఖిని కట్టారు. వారి ఉద్దేశించి మాట్లాడుతూ అన్ని బందాల లోకెల్లా అన్న చెల్లెలు బంధం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేశవ రెడ్డి, నియోజికవర్గ మైనార్టీ నాయకులు అబ్దుల్ కలీమ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు మహబూబ్ బాష, విరలం సురేష్ రెడ్డి, సైపుల్లా, గాండ్ల రమేష్, రఘు, మదనమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండలో ఆజాదికా అమృత్ మహోత్సవ భారీ ర్యాలీ

గుర్రంకొండ, ఆగస్టు 11, ప్రభాతవార్త

గుర్రంకొండలో ఆజాదికా అమృత్ మహోత్సవం సంధర్భంగా గురువారం భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అన్ని పాఠశాలల విధ్యార్థులు, స్థానికులు భారీగా పాల్గొని ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమం సర్పంచ్ డి. జమీర్‌అలీఖాన్ అధ్యర్యంలో జరిగింది. ఈ ర్యాలీ కార్యక్రమాన్ని గుర్రంకొండ రంగిణీ మహాల్ నుండీ బస్టాండు మీదుగా ఎంపిడి ఒ కార్యాలయం వరకూ చేపట్టారు. ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ క్యార్యక్రమంలో తాశిల్దార్ కృష్ణమోహన్, ఎంపిడిఒ కె. వెంకటేష్, మండల కన్వీనర్ ముక్తియార్‌అలీఖాన్, మండల ప్రత్యేక ఆహ్వాని తులు అప్పల్ల, ఎంపిటిసి ఖధీర్, ఇఒ మణికుమార్, నాయకులు సైదుల్లా, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రింగ్ పనులు చేస్తూ.. ప్రమాదవశాత్తు కార్మికుడి మృతి

బి.కొత్తకోట, ఆగస్టు 11 ప్రభాతవార్త :

స్థానిక తాకటంవారిపల్లి రోడ్డులో సూరి జువెలర్స్ యజమాని నూతనంగా నిర్మిస్తున్న భవనంలో పనిచేస్తున్న కార్మికుడు మృతిచెందాడు. గురువారం భవనంపై సెంట్రింగ్ పనులు చేస్తుండగా సెంట్రింగ్ ఒక్కసారిగా ఊడిపడడంతో కార్మికుడు గోవర్ధన్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన కార్మికుడు గోవర్ధన్‌ను బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం 108లో మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అతను అప్పటికే మృతిచెందినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు. అయితే ఈ విషయంపై బి.కొత్తకోట పోలీసులను వివరణ కోరగా తమకు ఇంకా ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

108 వాహనంలో గర్భిణీ ప్రసవం

ములకల చెరువు, ఆగస్టు 11, ప్రభాతవార్త:

మండలంలోని చౌడసముద్రం పంచాయతీ, బెస్తవారిపల్లికి చెందిన పుష్పలతకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ములకల చెరువు 108 సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన 108 వాహనం అక్కడికి చేరుకుని గర్భిణీని ములకల చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో 108 వాహనంలోనే ప్రసవించింది. పుష్పలత పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్నారని ఈఎంటీ సురేష్, పైలెట్ ఈశ్వర్ తెలిపారు.

140 మద్యం బాటిళ్లు స్వాధీనం

రామాపురం, ఆగస్టు 11ప్రభాతవార్త:

మండలంలోని మేదరపల్లి చెక్‌పోస్టు వద్ద వాహనం తనిఖీ చేస్తుండగా 40 బాటిళ్లు తీసుకువెళ్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అదే విధంగా సుద్దమల్ల పంచాయతీ తూపల్లెకు తీసుకువెళ్తున్న వ్యక్తి వద్ద వంద బాటలను సా ్వధీనం చేసు కున్నట్లు ఎస్ఐ జయరాములు తెలిపారు. వివరాలు సుద్దవల్ల పంచాయతీ తూప ల్లెకు చెందిన పూజారి సాంబశివ మండల కేంద్రంలోని వైన్‌షాపు నుంచి మల బార్ హౌస్ బాటలను తీసుకెళ్తుండగా పోలీసులు అనుమానంతో ఆపి సోదా చే యగా అతని వద్ద 100 బాటిళ్లు ఉండడంతో అతన్ని రామాపురం పోలీసుస్టేషన్ కు తరలించారు. మేదరపల్లి చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మలబార్ హౌస్ 40 బాటళ్లు తరలిస్తుండగా పట్టుబడిన ట్లు ఇరువురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ

పిల్లల హాజరుపట్టిక పెంచాలమ్మా : ఎంపిపి

కురబలకోట, ఆగస్టు 11 ప్రభాతవార్త :

కురబలకోట ఎంపిపి దస్తగిరిసాబ్ గురువారం అంగళ్ళు గ్రామం కమతంపల్లెలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాలకు ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి చొరవతో అన్ని సదుపాయాలు కల్పన జరుగుతోందన్నారు. పిల్లలకు సరఫరా అవుతున్న సరుకులు, కోడిగుడ్లు,, నీటిసౌకర్యం వంటి బాగా అమలు పరుస్తున్నారా లేదా అంటూ తనిఖీ నిర్వహించారు. చేతికి కోడ్డుగుడ్లను తీసుకొని వాటి నాణ్యత, పరిమాణం వంటివి పరిశీలించారు. ఇక పిల్లల హాజరు పట్టికను చూసి హజర్‌పట్టికను పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సూచించారు. ఎంపిపితో పాటు పలు అధికారులు పాల్గొన్నారు.

గోల్డన్‌వ్యాలీలో స్కూల్‌లో రక్షాబందన్

కురబలకోట, ఆగస్టు 11 ప్రభాతవార్త :

అంగళ్ళు సమీపాన గోల్డన్‌వ్యాలీ విద్యాసంస్థల్లోని మోడల్‌స్కూల్ నందు రక్షాబందన్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకబృందం, యాజమాన్యం రక్షాబందన్ ప్రాముఖ్యతను విద్యార్థులు తెలిపారు. విద్యార్థులు కళాశాల కరస్పాండెంట్ ఎన్‌వి.రమణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యరమకంలో కళాశాల కరస్పాండెంట్‌తో పాటు ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశభక్తిని చాటుదాం

ఆర్డీఓ ఎంఎస్.మురళి

మదనపల్లె, ఆగస్టు 11 ప్రభాతవార్త :

ఆజాదీక అమృత్ మహోత్సవంలో భాగంగా గురువారం బిటి కళాశాల విద్యార్థులు జాతీయ జెండాలు పట్టుకొని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కరస్పాండెంట్ వైఎస్.మునిరత్నం, ప్రిన్సిపాల్ వెంకటశివారెడ్డిల అధ్యక్షతన ఈ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి భాస్కర్‌రావు

ప్రతి విద్యార్థి భారతీయతను కలిగి ఉండాలి

బద్వేలు, ఆగస్టు 11 ప్రభాతవార్త :

దేశంలో ఉండే ప్రతి విద్యార్థి భారత మాతను గుర్తు చేసుకుంటూ భారతీయతను కలిగి ఉండాలని ఎస్‌బివిఆర్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ డా॥ వెంకట సుబ్బారెడ్డి అన్నారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజివేముల వీరారెడ్డి డిగ్రీ మరియు పీజీ కళాశాల నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ డా॥ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ భారతీయులందరూ హృదయం నిండా భారతీయతను కలిగి ఉండాలని, మహనీయుల త్యాగాలు గుర్తుంచుకోవాలన్నారు. ఈ నెల 15వ తారీఖు వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. విద్యార్థులకు జాతీయ జెండాలు అందించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవ ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరిస్తూ దేశ పౌరులు మహనీయుల పట్ల భక్తిశ్రద్ధలతో బావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల సమన్వయకర్తలు డా॥ దొరస్వామి నాయుడు, ఈశ్వరయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె ఏర్పాటు

ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలందించడమే లక్ష్యం
– విద్యుత్ శాఖ ఏఈ దేవదానం

బద్వేలు అర్బన్, ఆగస్టు 11 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలో గత కొద్ది నెలలుగా లో ఓల్టేజి సమస్య ఉండడంతో పలు చోట్ల లో ఓల్టేజీని అధిగమించేందుకు ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలందించాలనే ఉద్దేశ్యంతో విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి చంద్ర శేఖర్, ఏఈ దేవదానంతో పాటు పలువురు విద్యుత్ అధికారులు పలు చోట్ల నూతనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి మున్సిపాలిటీ మరియు రూరల్ పరిధిలో లో ఓల్టేజీ సమస్య లేకుండా చేయడం జరిగింది. అందులో భాగంగా గురువారం సిద్దవటం రోడ్‌లోని ఎన్జీవో కాలనీ, ఎస్సీ హాస్టల్ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు విద్యుత్ శాఖ ఏఈ దేవదానం రక్షణ కంచెను ఏర్పాటు చేయించారు. అనంతరం ఏఈ దేవదానం మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలందించడమే విద్యుత్ శాఖ లక్ష్యం అన్నారు. లో ఓల్టేజీ సమస్య బద్వేలు ప్రాంతంలో ఉన్న చోట్ల కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా రక్షణ కంచెను కూడా ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. పట్టణంలో ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఏర్పడితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యుత్ వినియోగదారులు కూడా సకాలంలో బిల్లులు చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు. ఇటీవల మున్సిపాలిటీ పరిధిలోని పలు వీధులలో ఇళ్లపైన విద్యుత్ తీగెలు ప్రమాదకరంగా ఉండడంతో వాటిని తొలగించడం జరిగిందని, వదులుగా ఉన్న విద్యుత్ లైన్లు కూడా మరమ్మత్తులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ మల్లిఖార్జున, ఏఎల్ఎం నాగరాజు, జూనియర్ లైన్‌మెన్‌లు అబ్దుల్ వలి, సురేష్, అసిస్టెంట్ లైన్‌మెన్ నాగరాజు పాల్గొన్నారు.

విజయవంతంగా ఆజాదికా అమృత్ మహోత్సవం

– వెయ్యి మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ

జమ్మలమడుగు, ఆగస్టు 11, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణంలో గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా అన్ని శాఖల అధికారులు అన్ని వర్గాల ప్రజలు అధికారులతో కలిసి వెయ్యి మీటర్ల భారీ జాతీయ జెండాను వేలాది మంది విద్యార్థులు, ప్రజలు, అధికారులు కలిసి భారీ ర్యాలీ నిర్వహించి విజయవంతంగా కార్యక్రమం నిర్వహించినట్లు జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జీ బాబా ఫకృద్దీన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ భారత దేశానికి బ్రిటీష్ ప్రభుత్వం నుంచి స్వాతంత్ర్యం వచ్చి నేటికి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవగుడి నారాయణరెడ్డి, లాయర్లు మురళీధర్‌రెడ్డి, రామ్మోహన్, రెవెన్యూశాఖాధికారులు నిజాముద్దీన్, రియాజ్‌లు, మదరసా ప్రిన్సిపల్ ముఫ్తీలు షేక్ అహ్మద్ నయీద్, కరీముల్లా, పీస్ కమిటీ సభ్యులు షేక్ ఉస్మాన్‌బాషా, మదరసా ఉపాధ్యాయులు 20 మంది మరియు మదరసా విద్యార్థులు 200 మంది, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

ట్రిపుల్ఐటీలో హర్‌ఘర్ తిరంగా చైతన్య ర్యాలీ

వేంపల్లె, ఆగస్టు 11, ప్రభాతవార్త :

ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో గురువారం విద్యార్థులు, అధ్యాపకులు జాతీయ జెండాను పట్టుకుని హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. డైరెక్టరు కసిరెడ్డి సంధ్యారాణి ఆధ్వర్యంలో గురువారం ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. భారతదేశం పట్ల, దేశ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ హర్‌ఘర్ తిరంగా అనే నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆర్.కె.వ్యాలీ పరిపాలనాధికారి డాక్టర్ మహబూబ్ జిలాని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటరు కోటేశ్వరి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ః

వేంపల్లెలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ హబీబుల్లా ఆధ్వర్యంలో కళాశాల నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు, కడప రోడ్డు మీదుగా తిరిగి కళాశాల వరకు విద్యార్థిని, విద్యార్థులు ర్యాలీ చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు లెక్క చేయకుండా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల పట్ల, జాతీయజెండా పట్ల ప్రజలకు, యువకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు షరీఫ్, మహబూబ్‌బాషా, బాబా ఖలీలుల్లా, ఇర్ఫాన్, జిలాన్, ఫకృద్దీన్, షఫివుల్లా, ఫిరోజ్‌ఖాన్, సలీంబేగ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

పులివెందుల రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం వేముల ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో పులివెందుల ఆర్డీవో వెంకటేశ్వర్లు, వైకాపా మండల కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు బయపురెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవిల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఎస్డీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, జగనన్న కాలనీలు, సొంత స్థలంలో ఇళ్లు కట్టుకునే ఇళ్లను త్వరగా పూర్తి చేయించాలని తెలిపారు. సిబ్బంది చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకుడు వెంకట నారాయణ, వైకాపా యువనాయకులు నాగేళ్ల హర్ష వర్ధన్‌రెడ్డి, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దారు లక్ష్మినారాయణ, మండల ప్రత్యేకాధికారి కరిముల్లా, డీఈ వీన్న, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలి

2వ వార్డులో సీసీ రోడ్డుకు భూమిపూజ చేసిన మున్సిపల్ ఛైర్మెన్

బద్వేలు అర్బన్, ఆగస్టు 11 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విడుదల చేసిన రూ.130 కోట్లు ప్రత్యేక నిధులతో చేపడుతున్న సీసీ రోడ్ల పనులు నాణ్యత లోపిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోక తప్పదని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు నందు సీసీ రోడ్డుకు భూమిపూజ కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, అడా ఛైర్మెన్ గురుమోహన్, ఏపీ సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామిరెడ్డితో పాటు పలువురు నాయకుల చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. భూమిపూజ కార్యక్రమానికి హాజరైన పలువురు వైఎస్సార్ సీపీ నాయకులకు వార్డు కౌన్సిలర్ వరలక్ష్మీ, వార్డు ఇన్‌ఛార్జ్ నరసింహ సాదరంగా ఆహ్వానించి శాలువా, పూలమాలలతో వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీని అత్యంత సుందరీకరణగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులలో సీసీ రోడ్డు పనుల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, కొన్ని వార్డుల్లో దాదాపు పనులు పూర్తికావచ్చాయని, మరికొన్ని వార్డులలో పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ కన్వీనర్ యద్దారెడ్డి, కాంట్రాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, బిజ్జం రమణ, ఆవుల శ్రీనివాసులు, మున్సిపల్ డిఈ సుమన్ రెడ్డి, ఏఈ ఏక్‌నాథ్‌తో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కడపలో నిర్మాణమవుతున్న ఎల్‌సీఎన్‌జీ స్టేషన్

కడప కార్పొరేషన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:

గ్యాస్ డిస్ట్రిబూషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌అభివృద్ధి చేయడానికి ఐదేళ్లలో జిల్లాలో రూ.200 కోట్లు పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉందని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఏజీ అండ్ పీ ప్రథమ్ జిల్లా ప్రాంతీయాధిపతి ఉమాలపల్లి వెంకటేష్, క్లస్టర్ మార్కెటింగ్ హెడ్ శేఖర్‌లు వెల్లడించారు. కడప నగరంలోని ఏపీ అండ్ పీ ప్రథమ్ కడపలో ఎల్‌సీఎన్‌జీ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. గురువారం స్థానిక మానసా ఇన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ దార్శనికతకు అనుగుణంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో సహజ వాయువు ఆధారిత ఆర్థిక వ్యవస్థ కోసం ఏజీ అండ్ పీ అవిశ్రాంతంగా కృషి చేస్తోందన్నారు. కడప నగరానికి వంట ఇంధనం, సీఎన్‌జీలను సమర్థవంతంగా అందించేలా ఈ ప్లాంటు ఉంటుందని తెలిపారు. పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ మండలి ద్వారా సహజ వాయువు పైపులైన్ల భద్రతా ప్రమాణాలతో సహా అన్ని సాంకేతిక ప్రమాణాలు అనుసరిస్తామని తెలిపారు.

స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల త్యాగాలను స్మరించుకుందాం

వేంపల్లె, ఆగస్టు 11, ప్రభాతవార్త :

స్వాతంత్ర్య సమర యోధుల, ఉద్యమ నాయకుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకుంటూ, ఆదర్శంగా తీసుకోవాలని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి అన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా వేంపల్లెలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ యోగాంజనేయులు ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి తమ ఆస్తులను, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉరితాడు ఎక్కారని, ఎందరో మహానుభావులు బలిదానాలు చేశారని తెలిపారు. వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు కంపరాజు రవిశంకర్‌గౌడ్ మాట్లాడుతూ నేటి యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, పీఆర్వో సి.బాలనారాయణ, చరిత్ర విభాగాధిపతి బాలకొండ గంగాధర్, ఫిజికల్ డైరెక్టరు తేజేంద్ర, అధ్యాపకులు మాధవరావు, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై ఉక్కుపాదం

బద్వేలు ఆర్డీవో ఆకుల వెంకటరమణ

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 11ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ తహశీల్దార్ కార్యాలయంలో బద్వేలు ఆర్డీవో వెంకటరమణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరుమామిళ్ళ, కలసపాడు, కాశినాయన మండలాలలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉండడంతో ప్రతి గురువారం పోరుమామిళ్ళ తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక స్పందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా భూకబ్జాలకు పాల్పడితే వారిపైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూ సమస్యలు అధికంగా ఉన్న గ్రామాలలో రెవెన్యూ దర్బార్‌ను నిర్వహిస్తామన్నారు. అనుమతులు లేకుండా మట్టి తోలడంపైన ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటామన్నారు. సిద్దవరం భూముల ఆక్రమణపైన, ఆక్రమ ఆన్‌లైన్‌పైన వచ్చేవారం ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కాశినాయన మండలం సావిశెట్టిపల్లె, అకె ంగుండ్ల గ్రామ ప్రాంతాలలో భూ అక్రమాలకు పాల్పడుతున్నారని, మా దృష్టికి ఫిర్యాదులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో పోరుమామిళ్ళ తహశీల్దార్ విజయకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజపురం అగ్రహారానికి చెందిన ఇంటర్మీడియట్ చదువుతున్న ఒక విద్యార్థిని ఎవరూ లేని సమయంలో ఇంటిలోని ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు రైల్వేకోడూరు పోలీసులు తెలిపారు. గతంలో తాను చదువు పట్ల ఏకాగ్రతతో ఉండలేకపోతున్నానని, ఈ విషయాన్ని తమ తల్లికి విజ్ఞప్తి చేసి ఎట్టకేలకు తిరుపతి నుండి రైల్వేకోడూరుకు వచ్చిన తరుణంలో గురువారం ఎవరూ లేని సమయంలో ఆ యువతి ఫ్యానుకు ఉరి వేసుకొని మృతిచెందినట్లు రైల్వేకోడూరు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ఉపాధిహామి ఆధ్వర్యంలో జాతీయపతాక ఆవిష్కరణ

రైల్వేకోడూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని ఎస్.ఉప్పరపల్లె గ్రామ పంచాయతి పరిధిలో సర్పంచ్ ఆనాల కవిత, ఆనాల చెంగల్‌రెడ్డి ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా రైల్వేకోడూరు ఎపిఒ కోటపాటి ఉమామహేశ్వర్‌రావు ఏర్పాటు చేసిన ఆజాదిక అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని ముందస్తుగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయుల ద్వారా జాతీయ పతాకాన్ని అందులోని సారాంశాన్ని గ్రామస్థులకు, చిన్నారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాది ఎపిడి వర్మ, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఎఫ్ఎలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ సంక్షేమాభివృద్ధికి పెద్దపీట

– రూ.1.6 కోట్లతో నిర్మించిన బ్రిడ్జీ ప్రారంభం

ఓబులవారిపల్లె, ఆగస్టు 11, ప్రభాతవార్త:

గ్రామీణ సంక్షేమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉండడంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేసిందని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఐలరాజుపల్లె గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఎన్నో సంవత్సరాలుగా పాములేరు ఉండడంతో వర్షాకాలం ప్రజలు రాకపోకలకు అంతరాయం కలగడంతో రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పలుమార్లు వంతెన నిర్మాణ పనులు చేపట్టాలని విన్నవించడంతో ఆయన సానుకూలంగా స్పందించి అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు ఒక రోల్‌మోడల్‌గా నిలిచేలా ఒక వైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమ పథకాలను నవరత్నాల ద్వారా ప్రవేశపెట్టి విజయవంతంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నారని ఆయన ప్రభుత్వ పనితీరును కొనియాడారు. ఐలరాజుపల్లె సమీపంలో రూ.1.6 కోట్లతో నిర్మించిన పాములేరు మధ్యలో వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రగతికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అన్ని విధాలా గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించి, విద్య, వైద్య, మంచినీరు సమస్యలు లేకుండా అనేక సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు లక్ష్మీనరసయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాగేంద్ర, ఉప మండలాధ్యక్షులు ఉపమండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, సర్పంచులు సిద్దమ్మ, జయపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఎండీవో విజయారావు, తహసీల్దారు మున్నీ, మౌలా బాషా, రాజు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష అభియాన్

కాశినాయన, ఆగస్టు 11ప్రభాతవార్త:

ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమం గురువారం నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ తీసుకోవలసిన పోషక విలువలు కలిగిన ఆకు కూరలు, మాంస కృతులు కలిగిన ఆహారం, ఖనిజ లవణాలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 11 సచివాలయాల నుండి 55 మంది గర్భిణీ స్త్రీలు పిఎంఎస్ఎంఎ ప్రోగ్రామ్‌లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి నిర్మల, మండల ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్బరాయుడు, పబ్లిక్ హెల్త్ నర్స్ శారద, ఆరోగ్య పర్యవేక్షకులు బాలయ్య, స్టాఫ్ నర్సులు వసంతకుమారి, మాధవి, మల్లేశ్వరి, వైద్య సిబ్బంది బీబీ, హరిత, ఆశా కార్యకర్తలు, 55 మంది గర్భవతులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

రాయచోటి, ఆగస్టు 11, ప్రభాతవార్త :

రాయచోటి పట్టణం లయన్స్‌క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారి సేవలు అభినందనీయమని ఆసుపత్రి కమిటి సభ్యులు, వైసిపి మైనార్టీ నాయకుడు బేపారి మహ్మద్‌ఖాన్, సూపరింట్‌డెంట్ చంద్రశేఖర్‌లు అన్నారు. గురువారం లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు శివారెడ్డి ఆయన భార్య విజయకుమారి పెళ్లిరోజు సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 40 దుప్పట్లను సూపరింట్‌డెంట్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు షేక్. మహ్మద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాతత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా పెడబల్లి శివారెడ్డి ఆయన సతీమణి విజయకుమారిని ఆసుపత్రి కమిటి వైద్యులు, సిబ్బంది వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు మహేశ్వరరాజు, లక్ష్మి ప్రసాద్, భాస్కర్‌రెడ్డి, వైద్య సిబ్బంది, లయన్ వ్యవస్థాపకులు హరినాథరెడ్డి, లయన్ సభ్యులు రంగారెడ్డి, రాంమోహన్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన

నందలూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని ఆడపూరు గ్రామం నందు గురువారం గడప గడపకు వైఎస్ఆర్ ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా రాజంపేట శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడపూరు గ్రామంలో రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఆడపూరు గ్రామంలోని రెడ్డివారిపల్లె, రాచపల్లె, ఎగువ హరిజనవాడ, దిగువ హరిజనవాడ, విజయసాయినగర్, మర్రిపల్లె, కొండాయపల్లెలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి వారియొక్క కష్టసుఖాలను తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శంగా, పారదర్శకంగా పాలన సాగుతుందన్నారు. పేదలు, మహిళలు, బడుగు బలహీనవర్గాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. మరింత మెరుగ్గా పాలన అందిస్తామని ఇందుకు ప్రజల సహకారం, సూచనలు, సలహాలు అందివ్వాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. జగనన్న పాలనలో అర్హులందరికి పింఛన్లు అందుతున్నాయన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ప్రజలతో మమేకమై సమస్యలపై ఆరా తీసి వాటి పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర ముదిరాజ్ డైరెక్టర్ లక్ష్మీనరసయ్య, ఆడపూరు గ్రామ సర్పంచ్ చైతన్యభారతి, మండల వైసిపి నాయకులు, పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పశువులకు బీడు స్థలాలను కేటాయించాలి

– అర్హులైన లబ్ధిదారులకు పరిహారం ఇవ్వాలి

ఓబులవారిపల్లె, ఆగస్టు 11, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ముగ్గురాయి గనుల సమీపాన కోట్లాది రూపాయలు విలువ చేసే భూములు ఉన్నాయి. సర్వే నెంబర్ 8లో కాట్రేవుడికి సంబంధించిన దేవాలయాలు, పశువులు మేసేందుకు బీడు భూములు ఉన్నాయి. అయితే 2007లో ప్రభుత్వం ఈ భూములకు సంబంధించిన ఓ ప్రైవేటు కంపెనీకి అలైన్‌మెంట్ ద్వారా కట్టబెట్టడం జరిగిందని పశువుల మేత, స్మశానం ఉన్న భూములు పరుల పాలు కాకుండా గతంలో గ్రామస్థులు అడ్డుకొని ఈ సర్వే నెంబరు భూమిని హైకోర్టులో కూడా రిట్ వేయడం జరిగిందని గ్రామస్థులు తెలుపుతున్నారు. ప్రభుత్వం ఈ భూములకు ప్రత్యామ్నాయంగా కాపుపల్లె గ్రామస్థులకు ఎక్కడైనా బంజరు భూములు చూపించి అన్ని విధాలా గ్రామస్థులకు న్యాయం జరిగేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. గనుల నుంచి బెరైటీస్ ఉత్పత్తి వెలికితీసే త్రివేణి ఎర్త్‌మూవర్ కొంత మంది రైతులతో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకొని భూములకు పరిహారం అందించే యోచనలో మంతనాలు జరుపుతున్నట్లు అర్హులైన లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. అర్హులను కాదని కొంత మందికే పరిహారం ఇవ్వనున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. అయితే అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం ఇవ్వకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మరికొంత మంది రైతులు ముక్తకంఠంతో విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు పునరాలోచించి అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందేలా చూడాలని హక్కుదారులైన రైతులు కోరుతున్నారు.

అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం : ప్రసాద్‌బాబు

రాయచోటి, ఆగస్టు 11, ప్రభాతవార్త:

అన్నదానం గొప్ప ప